వాకులు ద్వారము

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ADIKAVI NANNAYA UNIVERSITY

www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 21 | 19-02-2024 | పుటలు : 4


## భారత్-నేపాల్ సమ్మిట్‌కు హాజరైన వీసీ పద్మరాజు




నేపాల్‌లోని ఖాట్మండు యూనివర్సిటీలో ఫిబ్రవరి 15 నుండి 17 వరకు "గ్లోబలైజేషన్ అండ్ ఇంటర్నేషనల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ ది భారత్-నేపాల్ హయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్" పేరుతో ప్రతిష్ఠాత్మకమైన ఏఐయు నార్త్ జోన్ వైస్ ఛాన్సలర్ల సమావేశానికి వీసీ ఆచార్య కె పద్మరాజు హాజరయ్యారు. ఈ ఇంటర్నేషనల్ సమ్మిట్ లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ స్టాల్ ను ఏర్పాటు చేశారు. విదేశీ విద్యార్థులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసిన నన్నయ యూనివర్సిటీ స్టాల్ కు స్పందన వచ్చింది. **దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను వచ్చే వారం సంచికలో**

## నన్నయ వర్సిటీకి రూ.20 కోట్లు పిఎం-ఉషా నిధులు

నన్నయ చరిత్రలో తొలిసారిగా ఉషా నిధులు ఆదికవి నన్నయ యూనివర్శిటీకి మౌళిక సదుపాయాలను పటిష్టం చేయడంలో భాగంగా 'ప్రధాన మంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (PM-USHA) పథకంలో 20 కోట్లు మంజూరు చేసినట్లు వీసీ ఆచార్య కె పద్మరాజు తెలియజేశారు. పూర్తి వివరాలను వచ్చేవారం సంచికలో...

पीएम-उषा PM-UShA




# ఘనంగా నైపుణ్యాభివృద్ధి సదస్సు

### ఇండస్ట్రీ 4.0 పేరుతో నిర్వహించిన నేషనల్ స్కిల్ కాంక్లేవ్ - 2024

### నేషనల్ స్కిల్ కాంక్లేవ్ లో ప్రసంగించిన వీసీ పద్మరాజు

రాష్ట్రంలోని యువతను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య వనరుగా సంసిద్ధుల్ని చేసేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి నిరంతరం శ్రమిస్తూ అత్యున్నత ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ విధానాలకు దేశ, విదేశాలకు చెందిన సంస్థలు ఆకర్షితులవుతున్నారు. ఆ సంస్థ లన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే అద్భుత ఆవిష్కరణకు విశాఖ వేదికగా నిలిచింది. ఇండస్ట్రీ 4.0 పేరుతో ఏ.పి.ఎస్.ఎస్.డీ.సీ. నేషనల్ స్కిల్ కాంక్లేవ్ - 2024 ప్రోగ్రామ్ కు మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో పాటు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు హాజరై నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై ప్రసంగించారు.






### ఫిబ్రవరి 21

**అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు!!**

– నన్నయవాణి




## మంచిమాట

అక్షర రూపందాల్చిన ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక.

- కాళోజి నారాయణరావు



# సంపాదకీయం




## భాషల పరస్పరాభివృద్ధి

భాష మనసుకు ప్రతిబింబం. భాష నోటికి సంబంధించినది కాదు, మనసుకు సంబంధించినది.అది మన మనసును ఆవిష్కరిస్తుంది. అందుకనే శబ్దాన్ని పరబ్రహ్మ స్వరూపమంటారు.అన్ని భాషలు భగవదత్తమనే వాదమూ ఉంది. అది మంచి ఆలోచనకు నాంది. శబ్దార్థ సమ్మేళనమైన భాష ప్రతి మనిషికి అవసరం.భాష శబ్దంతో నాదంతో కూడినది. ఒక భాష మరొక భాషకు ఏనాడూ ఆటంకం కాదు. పరస్పర అభివృద్ధికి కారణం కూడా.

స్టేషన్ వరకు వెళ్తాం. స్టేషన్ కి చాలా ట్రైన్స్ వస్తాయి. మనకు కావలసిన ట్రైన్ మాత్రమే ఎక్కి ప్రయాణం చేసి మన పని చూసుకుని తిరిగి వస్తాం. మన అవసరం తీరడానికి ఆ ట్రైన్ ఉపయోగపడింది.తక్కిన పనంతా మన సొంతం.మన సొంత పనంతా మాతృభాష, అవసరం తీరడానికి ఉపయోగపడిన ట్రైన్ పరభాష. ఈ సూత్రం ప్రపంచంలో ఏ భాషకైనా వర్తింపవుతుంది.

ఒక భాషను ఆహ్వానించడమంటే మరొక భాషను తిరస్కరించటం కాదు. ఎందుకంటే అన్ని భాషలకు ఆత్మ ఒక్కటే. అదే భావవ్యక్తీకరణ. అదే సార్వజనీనమైంది. ప్రాంతాలకు,దేశాలకు,జాతులకు, భాషలకి అతీతమైందది.భాషలకు అతీతమైన భాష ఒకటుంది.అదే సార్వజనీనమైన భావం.

మాతృ భాషలో వాక్యనిర్మాణం చేసుకోలేని వారు ఇతర భాషల్లోకి తర్జుమా చేయగలిగి మాట్లాడటం కొద్దిగా కష్టమే.తర్జుమా కాకుండా ఇతర భాష సహజంగా రావాలన్నా సాంస్కృతికమైన పునాది అవసరం.ఆ శక్తి మాతృభాష ద్వారానే సాధ్యమవుతుంది. పరభాష అధ్యయనానికి, సంభాషణకు అది దోహదపడుతుంది. అందుకనే మాతృభాష,పరభాష *Contradictory* కాదు. *Controversy* కాదు. *Complementary* మాత్రమే.

మనది కాని భాషని మనం నేర్చుకోవటం ఏమిటని ఆలోచించే రోజులు గతించాయి.ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్లి ఉపాధిని పొందాలనుకున్నప్పుడు కొన్ని భాషలు అవసరమవుతాయి. అందుచేత ఇతర భాషలు కార్యకలాపాల నిర్వహణకు వాహకంగా ఉపయోగపడతాయి. నిర్వహణకు నైపుణ్యాలు కావాలి. కమ్యూనికేషన్ స్కిల్స్ అంటే సాఫ్ట్ స్కిల్స్. కమ్యూనికేషన్ స్కిల్స్ సాంస్కృతిక విలువలు, సామర్థ్యం, నైపుణ్యాలు మాతృభాష నుండి, సదాచారాల నుండి, తను జీవిస్తున్న సమాజం నుండి లభిస్తాయి. ప్రపంచంలో ఎక్కడైనా సరే ప్రాథమిక విద్యను తమ మాతృభాషలో అభ్యసించే విద్యార్థికి అనేక విషయాలు అవగతమవుతాయి. ప్రశ్నించే శక్తి ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకుని మరిన్ని పరాయి భాషలను విద్యార్థి నేర్చుకోగలుగుతాడు.

కాబట్టి మాతృభాష,పరభాష రెండిటి అభివృద్ధి ద్వారానే విద్యార్థి సాఫ్ట్ స్కిల్స్ తో విజేత కాగలడు. ఆ దిశగా ఆరోగ్యకరమైన భాషల సంపర్కంతో జాతులు పురోగమించగలవు.

*ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు!!*

# జాతీయ ఓటర్ల దినోత్సవం




జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమీషనర్ కార్యాలయ సూచన మేరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1,2,3 సంయుక్తంగా ఓటర్స్ డే నిర్వహించారు అందులో వకృత్వా, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో సైన్స్ అండ్ టెక్నాలజీ లోని అన్ని విభాగంలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వీరిలో ప్రతిని కనపరచిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి విజయ నిర్మల, డా. కమలాకర రావు, డా. కె. శామ్యూల్ కుమార్ జడ్జ్ గా వ్యవహరించారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1,2,3 ప్రోగ్రాం ఆఫీసర్స్ లు డా. ఎస్. రాజ్యలక్ష్మి, డా. ఎల్. సుజాత మరియు డా. ఎల్. ముత్యాల నాయుడు లను ప్రిన్సిపాల్ అభినందించారు.

# దత్తత గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవలు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ – 1 ఆధ్వర్యంలో దివాన్ చెరువు గ్రామంలో మూడు రోజులు పాటు వివిధ కార్యక్రమాల నిర్వహించారు. వాలంటీర్స్ సర్వే నిర్వహించి రిపోర్ట్ సమర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత స్కూల్ లో విద్య ప్రాముఖ్యతపై అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు. అలాగే అటవీ శాఖ సహకారంతో పలుచోట్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ప్రిన్సిపాల్ డా పి. విజయ నిర్మల, ఎన్.ఎస్.ఎస్. పీఓ డా.ఎస్.రాజ్యలక్ష్మి, డా ముత్యాల నాయుడు, డా. పద్మావతి, ఆఫీసర్ అధికారులు పంచాయతీ అధికారులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# జేఎన్టీయూకే ల్యాబ్స్ ను సందర్శించిన విద్యార్థులు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ (ఈఐఈ) విద్యార్థులు కాకినాడలోని జె.ఎన్.టి.యూ.కె. అడ్వాన్స్ ప్రాసెస్ కంట్రోల్ లాబొరేటరీని బుధవారం సందర్శించారు. కెమికల్ డిపార్ట్మెంట్ అడ్వాన్స్ ప్రాసెస్ కంట్రోల్ ల్యాబ్ మరియు అడ్వాన్స్ ప్రాసెస్ కంట్రోల్ ఎక్విప్మెంట్ లను పరిశీలించి ప్రయోగాలు చేశారు. వివిధ సాధనాలు మరియు పారిశ్రామిక సాఫ్ట్వేర్లను నియంత్రించడం మరియు కొలిచే పద్ధతులను నేర్చుకున్నారు. ఈ సందర్శనలో అధ్యాపకులు జె. హనుమంతు, డా. డి .శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ స్కీమ్లపై అవగాహన సదస్సు

పోస్టల్ డిపార్ట్మెంట్ మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ సంయుక్తంగా పోస్టల్ స్కీమ్లపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ తపాలా పథకాల గురించి సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ఉద్దేశించిన జ్ఞానోదయ అవగాహన కార్యక్రమంలో అధ్యాపకులు మరియు సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ తాడేపల్లిగూడెం డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ వి.జి.కె. రావు తపాలా శాఖ అందిస్తున్న అనేక పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథి ప్రొఫెసర్ టి. అశోక్ మాట్లాడుతూ ఇటువంటి సందేశాత్మక సెషన్ను నిర్వహించడానికి విశ్వవిద్యాలయంతో సహకరించినందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ పట్ల తన కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ సిబ్బంది మరియు విస్తృత కమ్యూనిటీ ప్రయోజనం కోసం పోస్టల్ పథకాలను అర్థం చేసుకోవడం మరియు ఉపయోగించుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. వి.జి.కె. రావు పొదుపు పథకాల



నుంచి బీమా పాలసీల వరకు, సమాజంలోని వివిధ వర్గాలకు సేవలందించే పోస్టల్ డిపార్ట్మెంట్ అందించే వివిధ పథకాలను నిశితంగా వివరించారు. అతను అర్హత ప్రమాణాలు, ప్రయోజనాలు మరియు దరఖాస్తు విధానాలపై స్పష్టతను అందించాడు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూసుకున్నారు.




# కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫేర్వెల్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ పార్టీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ప్రిన్సిపాల్ డా పి వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డా. బి కెజియారాణి హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడి, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు క్యాంపస్ లోని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.












## గూడెంలో బి.ఫార్మసీ ఫ్రెషర్స్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆచార్య టి అశోక్ అధ్యాపకులు విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. బి ఫార్మసీ లో నూతనంగా ప్రవేశించిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆపరేషన్ మేనేజ్మెంట్ ఏ సిస్టమాటిక్ అప్రోచ్ పుస్తకావిష్కరణ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ కు చెందిన ఆధ్యాపకులు డాక్టర్ ఈ అప్పారావు మరియు డాక్టర్ ఎం శ్రీదేవి సంయుక్తంగా రచించిన 'ఆపరేషన్ మేనేజ్మెంట్ ఏ సిస్టమాటిక్ అప్రోచ్' అనే పుస్తకాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ ప్రశాంతి శ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ"అధ్యాపక వృత్తిలో తరగతి బోధనలతో పాటు పరిశోధన అంశాలపై ఆర్టికల్స్ రాయడం, పుస్తకాలు ప్రచురించడం ఎంతో ముఖ్యపాత్ర వహిస్తాయని ఇటువంటి ఒక మంచి పుస్తకాన్ని అకడమిక్ గురు పబ్లికేషన్ హౌస్ వంటి ఒక మంచి సంస్థ ద్వారా ప్రచురించిన అధ్యాపకులకు మరియు డిపార్ట్మెంట్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుస్తక రచయితలు డాక్టర్ అప్పారావు మరియు డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ"ప్రస్తుతం మేనేజ్మెంట్ ప్రపంచంలో బిజినెస్ ఆపరేషన్ ఏ విధంగా నిర్వహించాలి దానికి సంబంధించిన అత్యాధునిక నాణ్యత ప్రమాణాలను ఎలా పాటించాలి మొదలగు విషయాలను ఈ పుస్తకంలో విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది. బి బి ఏ, ఎంబీఏ, ఎం కామ్ వంటి కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ పుస్తకాలను మార్కెట్లో మరియు అమెజాన్ ఫ్లిపకార్ట్ వంటి ఆన్లైన్ సంస్థల్లో కొనుగోలు చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ హెచ్ ఓ డి డా. అజయ్ రతన్, అధ్యాపకులు, డా.ఉమారజిత డా.హరిబాబు, డా. విజయశ్రీ, రాధా మాధవి, డా. గోపి తదితర బోధన బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## గూడెం క్యాంపస్‌లో ఫ్రెషర్స్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ పీజీ విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి అశోక్ ఆధ్యాపకులు పాల్గొన్నారు.










## డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఫ్రెషర్స్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ప్రిన్సిపల్ ఆచార్య డి జ్యోతిర్మయి, డా. ఎన్. ఉదయ భాస్కర్ మరియు అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం చక్కని వాతావరణంలో, ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ గా విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తుందని తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో చేరిన విద్యార్థులందరూ ఉన్నత ఆలోచనలతో విద్యలో రాణించాలన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని కేంద్ర గ్రంథాలయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకల్లో పాల్గొన్నారు.




## అక్షరాలు నా నేస్తాలు

అక్షరాలు చాలా మంచివి.
ప్రతిక్షణం నా తోడు ఉంటూ.. నా మనసుతో మాట్లాడుతుంటాయి.
చిన్నతనంలో నేర్చుకున్న అక్షరాలు నేడు నాకు ఉపాధిని కల్పిస్తున్నాయి.
పుస్తకాలన్నీ చుట్టూ పరచుకుని నేర్చుకున్న పాఠాలు నాకు విజ్ఞానాన్ని నేర్పిస్తున్నాయి.
నాడు మాస్టార్లు బోర్డులపై రాసిన రాతలు నేడు నా నుదుటి రాతలు మార్చాయి.
అక్షరాలను ప్రేమిస్తూ ఆనందంగా చదువుకుంటూ ఉంటే ఇప్పటికీ నేను నిత్య విద్యార్థినే అనిపిస్తుంది.
నాకు వచ్చే ఆలోచనలను అక్షరాలలోకి అనువదిస్తూ కాగితాలపై రాస్తూ ఉంటాను.
నా బరువంత వాటికి అప్పగిస్తూ ఉంటాను.
ఆ కాగితాలపై రాసిన అక్షరాలే నా జీవిత గమ్యానికి సాక్ష్యాలు.
ఇప్పటికీ అక్షరాల మిత్రులు నాకు తోడుగా ఉంటూ నన్ను ముందుకు నడిపిస్తూ ఉన్నాయి.
అందుకే అక్షరాలే నా నేస్తాలు.

**- బి.సుశాంత్ కుమార్**

సైన్స్ డే సందర్భంగా "వికసిత్ భారత్ కోసం స్వదేశీ సాంకేతికతలు" అనే అంశంపై వృక్షశాస్త్ర విద్యార్థుల బృందం ప్రదర్శించిన స్కిట్ కు ప్రథమం స్థానం లభించింది.






## డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఫ్రెషర్స్ పార్టీ

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ లోని బయోటెక్నాలజీ, బయో కెమిస్ట్రీ, జూవాలజీ, ఆక్వాకల్చర్, ఫుడ్ టెక్నాలజీ వంటి విభాగాలకు చెందిన సీనియర్ విద్యార్థులు సంయుక్తంగా జూనియర్ విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ పార్టీలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి విజయ నిర్మల, డాక్టర్ ఎ. మట్టారెడ్డి మరియు అధ్యాపకులు హాజరై విద్యార్థులు పలు సూచనలు అందజేశారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.







ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in